

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 168 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 15, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# సుప్రీం మెరిసింది దళిత జాతి గర్వించింది

దళిత మేధావికి దక్కిన అరుదైన గౌరవం

అత్యున్నత న్యాయస్థానంలో సీజేగా మెరిసిన దళిత మేధావి

మహనీయుల జాబితాలో సుప్రీం సీజే భూషణ్ రామకృష్ణ గవాయ్

భారతదేశ చరిత్ర పుటల్లో లిఖించబడిన రోజు ఇది

రాజ మర్యాదల మధ్య బిఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం

ప్రధాన కేసుల్లో కీలక తీర్పులు వెల్లడించిన న్యాయమూర్తిగా రికార్డులు సృష్టించారు

చరిత్ర గర్వించిన రోజుకు చిరునామాగా మారిన సీజే ప్రమాణస్వీకారం

వ్యక్తిగతం ఎంత ఉన్నతమైనదైతే ఇంతటి స్థాయికి చేరుకోవాలి

నిబద్ధతతో ఎదిగిన చీఫ్ జస్టిస్ కు అడుగడుగున నిరాజనాలే

డాక్టర్ బరిగెల శివ

## భారతదేశం మొట్టమొదటి చీఫ్ జస్టిస్‌గా బిఆర్ గవాయ్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉన్నతమైన చదువులు ప్రముఖ వ్యక్తుల జీవితాలను ఎంతటి స్థాయికి చేరుకునే విధంగా మలుపు తిప్పుతాయో గురువారం సుప్రీంకోర్టు సీజే గా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ రామకృష్ణ గవాయ్ చరిత్ర యావత్ భారత దేశ దళిత సమాజానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా గౌరవ కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టిందని డాక్టర్ బరిగెల శివ పొగడ్తలతో ముంచేత్తారు.తక్కువ జాతీయులని అణగారిన వర్గాలని చిన్న చూపు చూస్తూ అవమాన పరుస్తూ దరిదాపుల్లోనికి కూడా రానివ్వనటువంటి నేటి సమాజంలో ఏకంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం పీఠాన్ని అధిరోహించి మహనీయుల జాబితాలో మహోన్నతమైన వ్యక్తిగా చరిత్ర రికార్డులను సృష్టించిన సుప్రీంకోర్టు సీజే బీఆర్ రామకృష్ణ గవాయ్ దళిత జాతి ఆణిముత్యం

- మిగతా 2లో..






### సుందరీమణులకు ఘనంగా సన్మానం

చారిత్రక వరంగల్ నగరంలోని వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట సందర్శనకు విచ్చేసిన మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులను బుధవారం హనుమకొండ లోని హెూటల్ హరిత కాకతీయ లో ఘనంగా సన్మానించారు. - హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

## మా సైనికులు 11మంది మృతి చెందారు

**పహల్గాం,మే14(జై భీమ్ న్యూస్):**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ జరిపిన దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఐదుగురు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఉన్నట్లు పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 40 మంది పౌరులు కూడా పలు చోట్ల జరిగిన దాడుల్లో మృతి చెందినట్లు పాక్ ప్రకటించింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం మే 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిన సంగతి తెలిసిందే.



## కల్నల్ సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు

### మధ్యప్రదేశ్ బిజెపి మంత్రిపై కేసుకు హైకోర్టు ఆదేశం

**భోపాల్,మే14(జై భీమ్ న్యూస్):**

కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన అవమానకర, మతపరమైన, లైంగిక వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించింది. మంత్రి విజయ్ షాపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ చీఫ్‌ను ఆదేశించింది. లేకుంటే దీనిని కోర్టు ధిక్కరణగా భావిస్తామని తెలిపింది. పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకరంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో కలిసి మీడియాకు బ్రీఫింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యల గురించి వివరించారు. కాగా, మధ్యప్రదేశ్ గిరిజన వ్యవహారాల మంత్రి విజయ్ షా, మంగళవారం మోవ్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషి నుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'వారు హిందువుల బట్టలు విప్పి చంపారు. వారి సోదరిని మోదీ పంపారు. మేం వారి బట్టలు విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక కుమార్తెను పంపాం. మా సంఘంలోని సోదరీమణులను మీరు వితంవులు చేశారు. కాబట్టి మీ సంఘంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రను చేస్తుంది. ప్రతీకారం తీర్చుకోవడానికి మీ మతం కుమార్తెలను పాకిస్థాన్‌పైకి పంపవచ్చని మోదీ నిరూపించారని అన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలపై మజీ సైనిక అధికారులతోపాటు- ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని విజయ్ షా తెలిపారు. ఎవరైనా తప్పుగా భావిస్తే ఒకసారి కాదు పదిసార్లు క్షమాపణ చెబుతానని అన్నారు.

## సమాచార కమిషనర్ల ప్రమాణం

### అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే14(జై భీమ్ న్యూస్):**

కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సుప్రీం మెరిసింది.. దళిత జాతి గర్వించింది

మొదటి పేజీ తరువాయి



లాగా వెలుగొందారన్నారు.ఎంతటి కఠోర శ్రమ ఎంతటి కృషి ఎంతటి పట్టుదల ఎంతటి తగ్గింపు ఎంతటి నిజాయితీ ఎంతటి నిబద్ధత ఎంత సాహసవంతమైన జీవితాన్ని కలిగి ఉంటే ఇంతటి స్థాయికి చేరుకోగలమో స్వయంగా చీఫ్ జస్టిస్ జీవిత చరిత్ర తెరిచిన తెల్ల పుస్తకం లాగా భారతదేశ న్యాయస్థానాలను అబ్బురపరచడమే కాకుండా ఆదర్శంగా నిలవగలిగేలా చేసిందని కొనియాడారు.కొంతమంది వ్యక్తులు ఎంత అణిచివేయబడిన స్వశక్తితో కష్టపడి ఎదుగుతూ ఎక్కడైతే అణిచివేయబడి ఓడిపోయామో అక్కడే గెలిచి నిరూపించగలమని చూపించడానికి బలమైన. శక్తివంతమైన, ఆదర్శవంతమైన,ప్రముఖమైన వ్యక్తిగా సీజే బీఆర్ గవాయ్ ను ఆదర్శంగా నితీసుకోగలమన్నారు.చట్టాలను న్యాయస్థానాలను అతిక్రమిస్తూ దేశంలో మతకల్లోల మధ్య సృష్టించబడుతున్న క్రూరమైన దాడులను,అల్లర్లను ప్రాణ నష్టకరమైన స్థితిగతులను లక్షల సంఖ్యలో చూడగలమన్నారు.ప్రధాన రాజకీయ నాయకులు వ్యక్తిగతమైన రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్రలోని భాగంగానే దేశంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అల్లర్లు సృష్టించబడుతున్నాయన్నారు.వ్యాపారంలో అధికమైన లాభాలు సంపాదించుకోవడం కోసం వ్యాపారస్తులు వ్యాపారాలు చేయడం ఓకేత్తైతే ,రాజకీయంలో రాజకీయ నాయకులు రాజకీయ లబ్ధి కోసం, పదవులను కాపాడుకోవడం కోసం కొనసాగిస్తున్న రాజకీయ చదరంగంలోని పరిపాలననే దాడులకు పురికొల్పుతోందన్నారు.దేశంలో ప్రధానమైన కేసులు 8 వేలకు పైగా సుప్రీం సీజే ముందు పెనుసవాలుగా మారి కూర్చున్నాయని గుర్తుకు చేశారు.దేశానికి దేశ రాజకీయాలకు దిక్సూచిని ఏర్పాటు చేయడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన విధానాన్ని ఒక్కసారిగా జ్ఞాపకం చేసుకోవాలన్నారు.అదే తరహాలో నేడు సుప్రీం సీజే గా బాధ్యతలు చేపట్టిన దళిత మేధావియైన బిఆర్ రామకృష్ణ గవాయ్ భారతదేశ రాజకీయాలను,రాజ్యాంగ విలువలను,మతకల్లోలాలకు సంబంధించిన అల్లర్ల నిలుపుదల కోసం భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సమానత్వపు హక్కులు దేశ ప్రజలందరికీ సమానంగా అందించబడే విధంగా తన ముందు పేరుకుపోయి ఉన్న విలువైన కేసులను త్వరలో చేదించబోతున్నట్లు మేధావులు అభిప్రాయపడుతూ గర్విస్తున్నారన్నారు.దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా మొదలైన పెనుమార్పులకు దళిత మేధావి పరిజ్ఞానం ఎంతటి స్థాయిలో ఉపయోగపడుతుందో కనులారా చూసే భాగ్యాన్ని దేశ ప్రజలకు భగవంతుడు అనుగ్రహించారన్నారు.దళితుల అనగానే హిందూ,క్రిస్టియన్ పేర్ల మీద విపరీతమైన దాడులు కొనసాగుతున్న సందర్భంలో ముస్లింలపై కూడా అదే తరహా దాడులు పైపెచ్చుగా కొనసాగుతున్న సందర్భంగా దేశ ప్రజల మధ్య భేదాభిప్రాయాలు రాకుండా భారత దేశంలోని ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన హక్కులు సమానంగా చేరవేయబడాలని ఆకాంక్షతో అత్యున్నత న్యాయస్థానం అన్ని రాష్ట్రాల న్యాయస్థానాలను ముందుకు నడిపించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టబోతుందంటూ మనస్ఫూర్తి ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.రాజ మర్యాదల మధ్య చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ రామకృష్ణ గవాయ్ ని ప్రపంచ మేధావులు సైతం పొగడ్తలతో ముంచెత్తారు.అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నర్లు రాష్ట్రపతి కేంద్రమంత్రులు ప్రధానమంత్రి సైతం అభినందించారన్నారు.ప్రధాన కేసులు నిర్ణయాలను భరతం పట్టే విధంగా దళిత మేధావికి సదా అవకాశం దక్కడం దేశ చరిత్రకే వన్నెతెచ్చిందన్నారు.దేశం నలుమూలల వెల్లువెత్తుతున్న అభిమానాలకు ఆదర్శవంతుడు చీఫ్ జస్టిస్ అన్నారు.దళిత జాతి గర్వం సుప్రీమ్ న్యాయస్థానంపై మెరిసిందని గర్వపడుతున్నామన్నారు.ఎంతటి స్థాయికి ఎదిగిన తన ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను మొదటిసారిగా శిరస్సు వంచి నమస్కరిస్తూ గౌరవ వందనం చేసినాకే ప్రమాణ స్వీకారం చేయడం సీజే తగ్గింపు గుణానికి అంబేద్కర్ ఆశయం పట్ల తనకున్న గౌరవానికి నిదర్శనంగా అభివర్ణించారు.బుద్ధుని ఆలోచనలు అంబేద్కర్ ఆశయాలు ఆయన ఎదుగుదలకు కారణాలుగా చెప్పుకొచ్చారు.అంటరానితనం అనోళ్లకు ఆదర్శమూర్తిగా అవతరించి నిరూపించారన్నారు.అత్యున్నత న్యాయస్థానంలో అత్యున్నతమైన గౌరవాన్ని పొందుకున్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన చీఫ్ జస్టిస్ దేశ పరిస్థితులను ప్రభావితం చేయగల శక్తియుక్తుల్ని ప్రదర్శించగలరని పూర్తి విశ్వాసాన్ని వెల్లడించారు.తన గొప్పదైన ఆశయంతో అందరి మన్ననలను పొందుకునే విధంగా తన వృత్తిపరమైన చివరి కాలంలో దేశానికి న్యాయస్థానాన్ని దిక్సూచిగా, మార్గాన్ని ఏర్పాటు చేసి అమలుపరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

**సుప్రీం సీజే వ్యక్తిగత ప్రత్యేకతలు..**

భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్(బి ఆర్. గనాయ్) 2025 మే 14న ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన భారతదేశంలో మొదటి బౌద్ధుడు మరియు రెండవ దళితుడు ఈ పదవిని అధిష్టించిన వ్యక్తి కావడం విశేషం

**వ్యక్తిగత నేపథ్యం..**

న్యాయమూర్తి గవై 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఫ్రెజర్పురా ప్రాంతంలో జన్మించారు.తండ్రి ఆర్.ఎస్.గవై ప్రముఖ అంబేద్కరైట్ నాయకుడు, భారత పార్లమెంటు సభ్యుడు గవర్నర్‌గా సేవలందించారు. తల్లి కమలా గవై ఉపాధ్యాయురాలు. పేదరికంలో పెరిగిన గవై స్థానిక మునిసిపల్ పాఠశాలలో చదువుకున్నారు.

**విద్యా.... న్యాయవృత్తి....**

అమరావతి విశ్వవిద్యాలయం నుండి వాణిజ్యం న్యాయశాస్త్రంలో డిగ్రీలు పొందిన గవై,1985లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు.బాంబే హైకోర్టులో 2003లో అదనపు న్యాయమూర్తిగా నియమితులై, 2005లో స్థిర న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు .

**ముఖ్యమైన తీర్పులు..**

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవై పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు

2016 డీమానిటైజేషన్ నిర్ణయాన్ని సమర్థించిన తీర్పు

ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన తీర్పు

ఆర్టికల్ 370 రద్దు విషయంలో కీలక తీర్పు

ఇతని న్యాయ జీవితంలో సుమారు 300కు పైగా తీర్పులు రచించారు,వీటిలో అనేక రాజ్యాంగ ధర్మాసన తీర్పులు ఉన్నాయి

**పదవీకాలం....బాధ్యతలు...**

న్యాయమూర్తి గవై 2025 నవంబర్ 23 వరకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తారు.ఈ కాలంలో ఆయన ముందు 81,000కు పైగా పెండింగ్ కేసులు, న్యాయవ్యవస్థలో ఖాళీల భర్తీ వంటి సవాళ్లు ఉన్నాయి

**సామాజిక ప్రాతినిధ్యం**

గవై బౌద్ధ మతాన్ని అనుసరిస్తారు మరియు అంబేద్కరైట్ సిద్ధాంతాలను పాటిస్తారు.ఈయన నియామకం భారత న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం మరియు ప్రాతినిధ్యానికి ప్రతీకగా భావించబడుతోంది

న్యాయమూర్తి గవాయ్ జీవిత ప్రయాణం సామాజిక న్యాయం, సమానత్వం,రాజ్యాంగ విలువల పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనం.

# వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న జై భీమ్ చైర్మన్



**సమాజంలో పేదవాళ్లకు సేవ చేయండి**
**ఐకమత్యంగా కలిసి జీవించడంలో తిరుగులేని శక్తి ఉంది**
**నూతన దంపతులు నూరేళ్లు వర్ధిల్లాలి**
**రిసెప్షన్ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నిశాంత్ నిమిస్కాల వివాహ వేడుక రిసెప్షన్లో పాల్గొన్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ.గురువారం జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు. ఘనంగా నిర్వహించబడిన వివాహ రిసెప్షన్ నూతన వధూవరుల ఇరువార్గాల కుటుంబాలలో ఎనలేని సంతోషాన్ని నింపింది.ఈ సందర్భంగా డాక్టర్ శివ మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న దంపతులు సమాజంలో ఆదర్శంగా నిలవడం చాలా అరుదుగా ఉంటున్నారని అలాంటి జాబితాలో నిశాంత్ నిమిష్కాలు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభినందించారు.సమాజం పట్ల అంకితభావంతో జీవిస్తూ ఇరువర్గాల తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలన్నారు.వివాహ బంధం లక్ష్యాన్ని జీవిత గమ్యంగా భావిస్తూ ముందుకు సాగి పేదవాళ్లకు తోచిన విధంగా సహాయపడాలన్నారు. ఉన్నతమైన భావాలతో జీవిస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఘనంగా ఏర్పాటు చేయబడ్డ వివాహ రిసెప్షన్ ఇరు వర్గాల కుటుంబ సభ్యులకు నూతన వధూవరులకు ఎనలేని దీవెనలను, ఆశీర్వచనాలను, ఆశీర్వాదాలు అనుగ్రహించాయన్నారు. ఈ కార్యక్రమం లో జాంగిరి, బుచ్చన్న,తదితరులు పాలొగొన్నారు.

# సుందరీమణులకు ఘనంగా సన్మానం







**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

చారిత్రక వరంగల్ నగరంలోని వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట సందర్శనకు విచ్చేసిన మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులను బుధవారం హనుమకొండ లోని హోటల్ హరిత కాకతీయ లో ఘనంగా సన్మానించారు. వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట సందర్శన అనంతరం టూరిజం హోటల్ హరిత కాకతీయ లో సుందరీ మణులు డిన్నర్ చేశారు. డిన్నర్ అనంతరం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుందరీమణులను శాలువాలతో ఘనంగా సన్మానించి వరంగల్ పర్యటనను గుర్తుకుతెచ్చే విధంగా జ్ఞాపికలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు అందజేశారు. సన్మాన కార్యక్రమం అనంతరం సుందరీమణులు హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు.

**పర్యటనను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

జిల్లా పర్యటనలో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొన్న కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందనలు తెలియజేశారు.

# మరో 540 మిలియన్ డాలర్లను నిలిపివేసిన ట్రంప్

హార్వర్డ్ యూనివర్శిటీపై ట్రంప్ కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆ యూనివర్శిటీకి మరో 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లపై కోత విధించింది. ట్రంప్ యంత్రాంగం గతంలో నిలిపివేసిన 2.2 బిలియన్ డాలర్లకు అదనంగా ఎనిమిది ఫెడరల్ ఏజన్సీల నుండి 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లను నిలిపివేస్తున్నట్లు మంగళవారం ఫెడరల్ యాంటి సెమినిజం టాస్క్‌ఫోర్స్ ( యూదు వ్యతిరేక బృందం) హార్వర్డ్‌కు రాసిన లేఖలో పేర్కొంది. హార్వర్డ్ దాతృత్వం మరియు వివక్షకు నిలయంగా మారిందని, అత్యుత్తమ విద్యాసంస్థగా దాని వారసత్వాన్ని తిరిగి పొందేందుకు సుదీర్ఘ పోరాటం చేయాల్సి వుందని లేఖలో పేర్కొంది. హార్వర్డ్ క్యాంపస్‌లో చీకటి సమస్య ఉందని, జవాబుదారీతనం, బుజ్జగింపులకు ప్రాధాన్యత ఇస్తూ యాజమాన్యం గ్రాంట్లను వదులుకుందని తెలిపింది. ఈ లేఖపై విద్యాశాఖ, ఆరోగ్యం మరియు మానవ సేవలు మరియు సాధారణ సేవలు యంత్రాంగం అధికారులు సంతకం చేశారు. హార్వర్డ్ ఉదారవాదం, యూదు వ్యతిరేకతకు నిలయంగా ఉందనే ఆరోపణలను ఐవి లీగ్ పాఠశాల తిప్పికొట్టిన మరుసటి రోజు ఈ పరిణామం చోటుచేసుకుంది.ఈ కోతలతో పాటు ఇటీవల ట్రంప్ యంత్రాంగం విధించిన అనేక ఆంక్షలపై హార్వర్డ్ చట్టపరంగా సవాలు చేసింది. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలను పరిమితం చేయాలని, వైవిధ్యం మరియు సమానత్వం, సమగ్ర అభ్యాసాలను అంతం చేయాలనే ట్రంప్ ప్రభుత్వం డిమాండ్లను బహిరంగంగా ధిక్కరించిన, పెరుగుతున్న ఆంక్షలను ఎదుర్కొన్న మొదటి అమెరికా యూనివర్శిటీగా హార్వర్డ్ నిలిచింది. ప్రభుత్వ డిమాండ్లకు తలగ్గకపోతే హార్వర్డ్‌కు కొత్త ఫెడరల్ గ్రాంట్లను నిలిపివేస్తామని గతవారం విద్యాశాఖ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రభుత్వ ఆరోపణలను తోసిపుచ్చుతూ హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ సోమవారం ఒక లేఖను రాశారు. హార్వర్డ్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని, చట్టానికి లోబడి ఉందని పేర్కొన్నారు. సమాఖ్య ఆంక్షలు మా యూనివర్శిటీ కార్యకలాపాల ప్రాథమిక అంశాలను నియంత్రించడానికి చట్టవిరుద్ధమైన ప్రయత్నమని ఆయన లేఖలో తెలిపారు.



## సంపాదకీయం

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది.

మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి.

కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి.

సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

# అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహెూర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహెూరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహెూర్ నేషనల్ కాలేజీలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహెూరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఝౌతీత్ముత్ శీట జుఞవఎెబ్అశీఅ వాఅ వావత్వఅఎవ వాట ఐమఫ్ష్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహెూర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహెూర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహెూర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.


## ఉరుగ్వే మాజీ గెరిల్లా పోరాట యోధుడు జోస్ ముజికా కన్నుమూత



ఉరుగ్వే మాజీ గెరిల్లా పోరాట యోధుడు, అధ్యక్షుడిగా పనిచేసిన జోస్ ముజికా(89) కన్నుమూశారు. అధ్యక్షుడిగా ఉంటూ ఆయన గడిపిన సాధారణ జీవనంతో ఆయనకు "ప్రపంచంలోని అత్యంత పేద అధ్యక్షుడు" అని పిలుస్తారు. 2024నుండి గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతిని ఉరుగ్వే అధ్యక్షుడు యమండు ఓర్సి మంగళవారం ప్రకటించారు. "మా స్నేహితుడు పెపే ముజికా మరణాన్ని తీవ్ర విచారంతో ప్రకటిస్తున్నాము. అధ్యక్షుడు, కార్యకర్త, నాయకుడు మరియు మార్గదర్శి అయిన మిమ్మల్ని మేము చాలా మిస్ అవుతాము. మీరు మాకు ఇచ్చిన ప్రతిదానికీ, ప్రజల పట్ల మీకున్న లోతైన ప్రేమకు ధన్యవాదాలు" అని ఓర్సి సోషల్ మీడియాలో రాశారు.2010 నుండి 2015 వరకు ఉరుగ్వే అధ్యక్షుడిగా ఉన్న ముజికా అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ మరియు లాటిన్ అమెరికాలోని ఇతర ప్రాంతాలలో అధికారంలోకి వచ్చిన వామపక్ష రాజకీయ నాయకులలో ఒకరు. "పెపే" అనే ముద్దుపేరుతో పిలువబడే ముజికా 8 సంవత్సరాల వయసులో తన తండ్రిని కోల్పోయారు. ఆయన తల్లి పువ్వులు అమ్ముతూ ముజికాను పోషించింది. ఉరుగ్వేలో ధనిక, పేదల మధ్య అంతరాలను చూసి ఆగ్రహించి, 1959 క్యూబన్ విప్లవం పట్ల ఆకర్షితుడై, గెరిల్లా యుద్ధం ద్వారా రాజకీయ మార్పును కోరారు.

## దేశం విడిచిన బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు హమీద్

బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్‌పై తాత్కాలిక ప్రభుత్వం కఠిన చర్యలు కొనసాగిస్తుండగా, మాజీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ దేశం విడిచి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున ఢాకా నుండి థాయిలాండ్‌కు విమానంలో లుంగీ ధరించి దేశం విడిచి వెళ్లారని బంగ్లాదేశ్ మీడియా పేర్కొంది. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత మరో అవామీ లీగ్ నాయకుడి నిష్క్రమణపై తాత్కాలిక ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. ఆయన తప్పించుకోవడానికి సహాయం చేసినట్లు అనుమానిస్తున్న అధికారులను సస్పెండ్ చేశారు. అయితే ఆయన తన సోదరుడు, బంధువుతో కలిసి వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్లారని హమీద్ కుటుంబం తెలుపుతుంది. 2013 నుండి 2023 వరకు హమీద్ రెండుసార్లు అధ్యక్షుడిగా ఉన్నారు. షేక్ హసీనాకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలను అణిచివేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై హమీద్‌పై దర్యాప్తు జరుగుతోంది. ఇంతలో ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాన్ని షాక్‌కు గురిచేస్తూ హమీద్ దేశం విడిచి వెళ్లారు.



## థాయిలాండ్‌కు పరారైన బంగ్లా మాజీ ప్రెసిడెంట్





బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ గతవారం తెల్లవారుజాము 3 గంటల ప్రాంతంలో కట్టుబట్టలతో థాయిలాండ్‌కు బయలుదేరి వెళ్లిపోయారు. షేక్ హసీనా సర్కార్ పతమనైన తర్వాత దేశం నుంచి అవామీలీగ్ కు చెందిన సీనియర్ నాయకుడు దేశం విడిచి పోవడం ఇదే ప్రథమం. ఒక హత్యకేసులో నిందితుడుగా ఉన్న హమీద్ దేశం విడిచి ఎలా వెళ్లారన్నది సంచలనంగా మారింది. అసలు ఆయన వెళ్లేందుకు ఎవరు అనుమతి ఇచ్చారన్న దానిపై ఉన్నతస్థాయి దర్యాప్తు మొదలైంది. మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంతో మాజీ ప్రెసిడెంట్ దేశం విడిచి వెళ్లిపోయినట్లు తెలిసింది. మొహమ్మద్ అబ్దుల్ హమీద్ ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ లాండ్ ఎయిర్ వేస్ విమానంలో కేవలం లుంగీ, కట్టుబట్టలతో దేశం విడిచి వెళ్లిపోయారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం కళ్లుతెరిచి ఏం జరిగిందో గుర్తించిన వెంటనే పలువురు అధికారులను సస్పెండ్ చేసి ఉన్నతస్థాయి దర్యాప్తు కు ఆదేశించింది. అబ్దుల్ హమీద్ 2013 నుంచి 2023 వరకూ రెండు పర్యాయాలు బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. 2024లో ఆందోళన సమయంలో షేక్ హసీనా, ఆమె సహాయకులపై నమోదైన ఓ హత్యకేసులో ఆయన సహనిందితుడు. నిరసనకారులపై హసీనా సర్కార్ కాల్పులు జరిపి ఒకరిని చంపిందనే ఆరోపణలు ఉన్నాయి. హమీద్ తన సోదరుడు, తన బావమరిదితో కలిసి, వైద్యం కోసం వెళ్లారని ఆయన కుటుంబ సభ్యులు అంటున్నారు. లుంగీ కట్టుకుని వీల్ చైర్ లో ఉన్న హమీద్ విమానాశ్రయంలో ఉన్న సిసిటివి కెమెరాల వీడియోలు వైరల్ అయ్యాయి.

## భారత్ దాడుల్లో 40 మంది పౌరులు మరణించారు

భారత్ ఈ నెల 7వ తేదీన ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టి పాకిస్థాన్, పిఓకెలో వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరిగింది. కానీ, పాక్ మాత్రం తమకు ఏ స్థాయిలో నష్టం జరిగిందో ఇప్పటివరకూ బయటపెట్టలేదు. తాజాగా పాకిస్థాన్ ఆపరేషన్ సింధూర్‌తో జరిగిన నష్టాన్ని బయటపెట్టింది. ఈ దాడుల్లో తమ సైనికులు 11 మంది ప్రాణాలు కోల్పోయారని 78 మంది తీవ్రంగా గాయపడ్డారని పేర్కొంది. పాకిస్థాన్ వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది కూడా మృతి చెందారని.. వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ కూడా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇక ఈ దాడిలో పాక్‌లోని 40 మంది ప్రాణాలు కోల్పోయారని.. 121 మంది గాయపడ్డారని తెలిపింది. సోమవారం పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ షరీఫ్ చౌదరీ తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మ్లాడుతూ.. "భారతతో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది" అని వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

**ముఖ్యాతిదులుగా మాల మహానాడు గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షులు అంకిశ్వరపు రామచందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రౌండ్ టేబుల్ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షత వహించగా ముఖ్యాతిదులుగా మాల మహానాడు గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షులు అంకిశ్వరపు రామచందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించి సామాజిక శక్తులను ఈ సమ్మెలో భాగస్వామ్య అయ్యే విధంగా కేవీపీఎస్ వివిధ రూపాలలో కార్యక్రమాలు కొనసాగిస్తుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా కార్యాలయంలో రామ్ నగర్ సుందరయ్య భవన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి పని దినాలను తగ్గించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మనువాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తూ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు అఖిల భారత స్థాయిలో దళిత శోషణ ముక్తి మంచ్ (డిఎస్ ఎంఎం),అనుబంధ కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఈ సమ్మెలో సామాజిక శక్తులను కూడగట్టి సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, మాజీ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మంద మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా నాయకులు వేలు సుమన్, రేణిగుంట్ల చందర్, కోడెపాక సదయ్య, సుకర్ణ, సుభద్ర, విజయ, రాజు, సతీష్, బాష్పాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26- వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాలు కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశక్యతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్లు (ఎస్.యూ.పి) నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం రద్దీ తగ్గుతుందని తెలిపారు. మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల మీద లేదు

**ఆకాల వర్షాలకు రైతులు నష్టపోతుంటే వారిని పట్టించుకోని రేవంత్ సర్కారు అందాల భామల పర్యటన కోసం అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య!**

**జెట్టి రాజేందర్ కేయూ బి.ఆర్.ఎస్.వి విద్యార్థి నాయకులు**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

అందాల భామల వరంగల్ పర్యటన నేపథ్యంలో బి.ఆర్.ఎస్.వి విద్యార్థి నాయకుడు కాకతీయ యూనివర్సిటీ ఇంఛార్జ్ జెట్టి రాజేందర్ ను అక్రమంగా ఉదయం 5.గంటలకు వారి స్వగ్రామం బైరాన్ పల్లి హసన్ పర్తి మండలం హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో ముందస్తు అరెస్ట్ చేసి హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులతో ప్రశ్నించే మా గొంతును ఆపలేరు మీరు తెలంగాణ ప్రజలకు ఇస్తానన్న 6 గ్యారంటీలకు 420 హామీలను అమలు చేసేదాకా అడుగుతూనే ఉంటాం ప్రశ్నిస్తూనే ఉంటాం అని తెలిపారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో పరిశోధనకు కుడికాల శ్రవణ కుమారికి డాక్టరేట్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ఆటనామస్) కంప్యూటర్ సైన్స్ విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న కుడికాల శ్రవణ కుమారి కి కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి. మంజుల పర్యవేక్షణలో ఎన్హాన్స్ సెంటిమెంట్ ఎనాలిసిస్ అండ్ క్లాసిఫికేషన్ యుసింగ్ మెషిన్ లెర్నింగ్ అప్రోచ్చస్ పరిశోధన గ్రంథం సమర్పించిందుకు గాను కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ కట్ట రాజేందర్ డాక్టరేట్ ప్రకటిచడం జరిగింది. అధ్యాపకులు, తోటి పరిశోధకులు అభినందనలు తెలిపారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటనామస్), హన్మకొండ ప్రిన్సిపాల్ కె. రజనీలత, అధ్యాపకులు అభినందించారు. తన పిహెడి పరిశోధన సాధనలో ఎల్ల వేళల సహాయ సహకారం అందించిన సూపర్వైజర్ కి, అధ్యాపక బృందానికి, కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రిసోనేన్స్ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి**



హన్మకొండ జిల్లా(హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్

జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతికి ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో రేసోనేన్స్ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా బోయిన సంతోష్ మాట్లాడుతూ హసన్ పర్తి మండల కేంద్రం ఎర్రగట్టు గుట్ట వద్ద ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి సిద్ధమైన రిసోనేన్స్ పబ్లిక్ స్కూల్.. కి ఆన్లైన్లో ఫైల్ అప్లై చేసుకోకుండానే విద్యాశాఖ ఓపెనింగ్ పర్మిషన్ ఇల్లీగల్ గా ఇవ్వడం జరిగింది. కానీ రికగ్నేషన్ లేదు రికగ్నేషన్ లేకుండా రికగ్నేషన్ రాకుండా పాఠశాల నడపడానికి వీలు లేదు దాంతోపాటు ఎందుకంటే బిల్డింగ్ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లేదు భవిష్యత్తులో పర్మిషన్ వచ్చే అవకాశం కూడా లేదు కాబట్టి ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకముందే చర్యలు తీసుకోవాలని పాఠశాలకు గదులు ఇరుకుగా ఉండడం, వెంటిలేషన్ లేకపోవడం గ్రౌండ్.. లేకపోవడం, జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఒక ప్రైవేట్ కళాశాల పేరును వారి అనుమతి లేకుండానే పెట్టుకుని దాని అనుబంధ పాఠశాల రెస్సోనేన్స్ పబ్లిక్ స్కూల్ అని, (సీబీఎస్సీ) అని విద్యాశాఖ అధికారులను ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వ అనుమతి లేకుండానే అడ్మిషన్లు చేసుకుంటూ వ్యాపారమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. దాంతోపాటు జిల్లా కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ ఓపెనింగ్ పర్మిషన్ రాకుండా, రికగ్నైజేషన్ లేకుండా విద్యాశాఖ అధికారులను డబ్బులతో మేనేజ్ చేస్తూ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ఇష్టరాజ్యంగా వివరిస్తున్నారు. రేసోనేన్స్ పాఠశాలతో పాటు అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని 5000 మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. రేసోనేన్స్ పబ్లిక్ స్కూల్, మరియు ఇతర అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులు ఎవరు చేరద్దంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, వచ్చు జ్యోతి పాల్గొన్నారు.

## నగరంలో డిగ్రీ పరిక్షల తీరుతెన్నులను పరిశీలన

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తదితరులు**





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ పరిక్షలు, విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ లోని మొత్తం 118 సెంటర్ లలో ప్రశాంతంగా ప్రారంభ అయినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, మొదటి రోజు రెండవ, ఆరవ సెమిస్టర్ (రెగ్యులర్) ప్రారంభమైనట్టు, టైం టేబుల్ ప్రకారం మిగితా పరిక్షలు జరుగుతాయని, బుధవారం నగరంలోని వివిధ కళాశాలలు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి సందర్శించినట్టు, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ తిరుమలదేవి ఉనట్టు తెలిపారు.

## సూర్యాపేట డిఎస్పీ పార్ధసారథి ఇంట్లో ఏసీబీ సోదాలు

**భారీగా బుల్లెట్స్ లభ్యం..!**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి ఇంట్లో ఏసిబి అధికారులు సోదాలు చేశారు. హైదరాబాద్ శివారులోని హయత్ నగర్ లోని ఆయన నివాసంతో పాటు మరికొన్నిచోట్ల దాడులు నిర్వహించారు. ఇంట్లో అక్రమంగా ఉన్న 25 లైవ్ బుల్లెట్స్, 65 యూస్డ్ బుల్లెటు లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బుల్లెట్స్ అక్రమ నిల్వపై హయత్ నగర్ పోలీసులకు ఏసీబీ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో డిఎస్పీ పార్ధసారధిపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లోనూ కేసు నమోదైంది. పార్థసారథి ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను గుర్తించారు. సోమవారం సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో రెండున్నర గంటల పాటు ఆయనను విచారణ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట టౌన్, సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఫిర్యాదుదారుడి నుండి రూ.25 లక్షలు డిమాండ్ చేసి రూ.16 లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన పిటిషన్ మేరకు విచారణ చేసి సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, పట్టణ సీఐ రాఘవులుపై కేసు నమోదు చేసి కస్టడీలోకి తీసుకున్నారు.



## ప్రపంచ సుందరిమణులను సాధరంగా ఆహ్వానం పలికిన వరంగల్ సీపీ

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హెరిటేజ్ టూర్‌లో భాగంగా హన్మకొండ, వరంగల్ పర్యటనకై బుధవారం సాయంత్రం హరిత కాకతీయకు చేరుకున్న వివిధ దేశాలకు చెందిన సుందరిమణులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సాధరంగా ఆహ్వానించారు.



# దేశాయిపేటలో కోట్ల రూపాయల మున్సిపల్ స్థలం కబ్జా







**పట్టించుకోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు**

**బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 12వ డివిజన్ దేశాయిపేట్ కు చెందిన ప్రభుత్వ భూమి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం వినియోగించేందుకు ఈ ప్రాంతానికి చెందిన పెండ్యాల మోహన్ రావు మధుసూదన్ రావు సోదరులు దేశాయిపేట పోచమ్మ గుడి కి ఆనుకొని ఉన్న 326 సర్వే నెంబర్ గల సుమారు 20 గుంటల స్థలాన్ని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు విరాళంగా ఇచ్చినారు ప్రస్తుతం అట్టి భూమి రెండు కోట్ల రూపాయల విలువ చేస్తుంది ఆ స్థలాన్ని పొగాకు రామకృష్ణ కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు ప్రభుత్వం ఆయనకు 308 సర్వేనెంబర్ లో గల 66 గజముల స్థలం కేటాయించగా అట్టి స్థలం ఇదేనని రాజకీయ నాయకులు అండదండలతో స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి విషయంపై బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ కు మరియు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు కబ్జాదారునుపై ఎలాంటి చర్యలు తీసుకుపోవడం వెనుక రహస్యం ఏంటి కబ్జాదారుడికి ప్రముఖ రాజకీయ నాయకులు అండదండలతో ఉన్నట్లు సమాచారం కబ్జాదారుడు 60 గజాల పట్టా చూపెడుతూ 320 గజాలు కబ్జా చేస్తూ నన్ను ఎవ్వరూ ఏం చేయలేరు అంటూ మాట్లాడుతున్నారు. అంటే కబ్జాదారుని వెనుక రాజకీయ నాయకులు ఎంత బలంగా ఉన్నారో తెలుస్తుంది ప్రభుత్వ భూమినే ఇలా కబ్జాలు చేసుకుంటూ పోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి ఇకనైనా జిడబ్ల్యూఎంసి అధికారులు వెంటనే స్పందించి కబ్జాదారునిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ వరంగల్ జిల్లా నాయకులు, దేశాయిపేట గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# సాంప్రదాయంగా చీరలు కట్టి.. నుదుటన తిలకం దిద్ది

**జిల్లా సందర్శనకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులకు ఘన స్వాగతం**

**హెూటల్ హరిత కాకతీయ వద్ద సాంప్రదాయ బతుకమ్మ, సంగీత వాయిద్యాలతోసుందరీమణులకు ఆత్మీయ స్వాగతం**

**వరంగల్ నగర సందర్శన కు వచ్చిన 20దేశాల సుందరీమణులు**

**భారతీయ సాంప్రదాయ చీరకట్టులో వేయి స్తంభాల దేవాలయానికి వచ్చిన సుందరీమణులు**

**వివిధ దేశాల సుందరీమణుల రాకతో ప్రత్యేక సందడి**

**సుందరీమణులకు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సులో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హెూటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హెూటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుందరీమణులు జిల్లాకు వచ్చిన సందర్భంగా వరంగల్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హెూండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు సుందరీమణులు నృత్యాలు చేశారు. హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు. హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు. ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్, రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీ డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు.

**సాంప్రదాయ చీర కట్టులో ఆలయ సందర్శనకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులు**

ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్రని వివరించిన గైడ్. అనంతరం సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాంబాలంలో చెంబులో ఉన్న నీళ్లతో వివిధ దేశాల సుందరీమణులు కాళ్లను కడుక్కున్నారు. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్ లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు. ప్రదక్షిణ తరువాత ఆలయంలో రుద్రేశ్వర స్వామి కి అభిషేకం చేసి పూజలు చేసిన సుందరీమణులు. దర్శనం అనంతరం వేద పండితులు సుందరీమణులకు ఆశీర్వచనాలు అందజేశారు. వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం వరంగల్ కోటకు సుందరీమణులు బయలుదేరారు.





## ప్రభుత్వ విధానాలకు వ్యతికంగా వ్యవహరిస్తున్న గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు

**ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను వెంటనే తొలగించాలి**

**వరిపల్లి అనిల్ కుమార్**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



రాజులకొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో తీవ్రమైన అక్రమాలు చోటు చేసుకున్నాయని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ శ్రీ వరిపల్లి అనిల్ కుమార్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా, గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అన్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, పథకానికి అర్హులైన నిజమైన నిరుపేదలను విస్మరించి, తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లను తుది జాబితాలో చేర్చడం ద్వారా అసలు నిరుపేదలైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కమిటీ సభ్యులే ఇలా వ్యవహరిస్తే, నిరుపేదలకు దిక్కెవరు? అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని త్వరలో గృహ నిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలు కూడా ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష పలువురికి జరిమాన

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఐపీఎస్, టీ సత్యనారాయణ ఏసీపీ పర్యవేక్షణలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(29) మంది వ్యక్తులను, గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా మొహమ్మద్ యూసఫ్ (45) అఫ్జల్, రంగశాయిపేట్, వరంగల్, శ్యామ్ సింగ్ (35) తండ్రి మంగలి ప్రసాద్ లేబర్ కాలనీ వరంగల్, దూసరి రవి (45) తండ్రి కొమురయ్య వనమల కనిపర్తి, వరంగల్, ఉప్పు రాజు(30) తండ్రి మల్లయ్య హుస్నాబాద్, సిద్ధిపేటలకు (2) రోజుల జైలుశిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (25) మంది వ్యక్తులకు 31,000/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (02) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 1000/- రూపాయల జరిమానా ను విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ తెలిపారు.

## బుర్ర రాములు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**భారత్ బచావో జిల్లా చైర్మన్ రాంబ్రహ్మం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మానవ హక్కుల నేత ప్రొఫెసర్ బుర్ర రాములు సర్ 14వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్సిఈ ప్రాంగణంలో నివాళులు అర్పించడం జరిగింది. పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య వ్యక్తులుగా విచ్చేసిన భారత్ బచావో హన్మకొండ జిల్లా చైర్మన్ రాంబ్రహ్మం మాట్లాడుతూ ఎక్కడ హక్కులు అణిచివేయాపడుతున్నాయో, అక్కడ బుర్ర రాములు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై తనగళం వినిపించేవారని ఆయన జీవిత కాలం పీడిత తాడిత వర్గాల వైపు నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారి పక్షాన నిలబడేవారు అని వారు తెలిపారు. అంతేకాకుండా ఇవాళ సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా బుర్ర రాములు స్ఫూర్తితో విద్యార్థులు ముందుండి పోరాడాలన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం కూడా బడా కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని సామాన్య ప్రజల పక్షాన నిలబడాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సామజిక విశ్లేషకులు శోభరమేష్ మాట్లాడుతూ బుర్ర రాములు గురించి మాట్లాడుతున్నామంటే మనం హక్కుల గురించి మాట్లాడుతున్నట్టేనని, ఒక పక్క విద్యార్థులకు పాఠాలు చెబుతూ, మరోపక్క గొంతు లేని ప్రజల హక్కుల కోసం గళం వినిపించి, వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి బుర్ర రాములు అని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎఐడిఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు స్టాలిన్, భారత బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మం, రాజా మహేమ్మద్, విద్యార్థి నాయకులు శివ, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఫారెస్ట్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ శ్రీరాములు కన్నుమూత



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అటవీ శాఖలో అత్యున్నత పదవులలో పనిచేసి ఉమ్మడ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాలలో పనిచేసి కింద స్థాయి నుండి ఇటు అధికారులకు, అటు సిబ్బందితో మంచి తనానికి మానవత్వానికి పేరుగా, అందరి తలలో నాలుకలా సహాయ గుణంతో పనిచేసిన అధికారిగా చిరునవ్వుతో అందరిని పలకరించిన మానవతా మూర్తి పొడిశెట్టి శ్రీరాములు. ఉద్యోగగ్రీత్యా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆఫీస్ క్లర్క్ గా వరంగల్ లో ప్రారంభించి మేనేజర్ గా కరీంనగర్ లో, సూపరెండెంట్ కరీంనగర్ లో, అకౌంట్స్ ఆఫీసర్ నుండి చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ హైదరాబాద్ లో విధులు నిర్వహించి అనతి కాలంలో మంచి ఉద్యోగిగా పేరుగాంచి చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ గా హైద్రాబాద్ లో పదవీవిరమణ పొందారు. శ్రీరాములు పదవి విరమణ పొందిన నాటి నుండి శివైక్యం పొందినంతవరకు కూడా తోటి ఉద్యోగులకు చేదోడు వాదోడుగా ఉంటూ సేవలందించిన ఘనత శ్రీరాములుకే దక్కుతుంది. ఇలాంటి మంచి వ్యక్తి బుధవారం ఉదయం మరణించిన వార్త విని తోటి ఉద్యోగులతో పాటు కుటుంబ సభ్యులంతా రోదనకు గురయ్యారు. వారి కుమారులగు రమేష్, రఘు, రవికాంత్ ల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కాందారి విద్యాసాగర్, ఉమెన్ రైట్స్ ఆంటీ కరప్షన్ హనుమకొండ జిల్లా మీడియా వింగ్ మెంబర్ అనిల్ కాందారి, ప్రముఖ బిల్డర్ రాములు కలిసి పొడిశెట్టి శ్రీరాములు పార్థివ దేహానికి నివాళు లర్పించారు.

## ప్రపంచ సుందరి మనుల పర్యటన విజయవంతం చేసినందుకు అభినందనలు

జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా జై భీమ్ న్యూస్

35 మంది ప్రపంచ సుందరిమణులు రామప్ప ఆలయ రామప్ప ఆలయానికించేందుకు వచ్చిన నేపథ్యంలో ఈ పర్యటన విజయవంత మయ్యేలా కృషిచేసిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పేర్కొన్నారు. ప్రపంచ సుందరి మనుల పర్యటన విజయవంతం అయ్యేలా కష్టపడి పనిచేసిన శాఖల అధికారులు సిబ్బంది పోలీస్ అధికారులు మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామప్ప ఆలయ విశిష్టత ప్రపంచానికి సుందరిమణులు పరిచయం చేయబోతున్నారని పేర్కొన్నారు. అంతటి ఖ్యాతి సాధించిన ఆలయం ములుగు జిల్లాలో ఉండడం ప్రజల అదృష్టమన్నారు.

## సీసీఎల్ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కి లేఖ రాసిన మద్దిశెట్టి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్

గత 5 నెలలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయంలో ఏంఆర్ఓ, ఆర్ఐ, సర్వేయర్ లేక ప్రజా సమస్యలు అన్ని కూడా పెండింగ్ లో ఉన్నాయని, వీలైనంత త్వరగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేయాలని ప్రధాన భూ పరిపాలన కమీషనర్ కి, జిల్లా కలెక్టర్ కి లేఖ రాసిన మద్దిశెట్టి సామేలు అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి.

## కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఖజానాను ఖాళీ చేసే పనిలో మోడీ సర్కార్ పడినట్లు తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను కేంద్రానికి ఏకంగా రూ.2.25 లక్షల కోట్ల నుంచి రూ.2.75 లక్షల కోట్లు డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ సిద్ధం అవుతోందని టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. ఈ భారీ డివిడెండ్‌ను ప్రస్తుత నెలలోనే ప్రకటించనుందని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది రూ.2.10 లక్షల కోట్ల డివిడెండ్ అందించింది. ఈసారి దానిని మరింత పెంచనుందనే అంచనాలు వెలుపడుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోతుంది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డ్ స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలున్నాయి.

# శాంతి చర్చల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధమే!


**మోదీ ప్రభుత్వం ఇందుకు సుముఖమా, కాదా, స్పష్టం చేయాలి!**

**ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శాంతి చర్చలు జరపాల్సిందిగా ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రండి!**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

భారతదేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు, శాంతికాములకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు మా పార్టీ విజ్ఞప్తి! మా పార్టీ కేంద్రకమిటీ తరపున నేను ప్రజా సమస్యల పరిష్కారానికి సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాల్సిందిగా ఏప్రిల్ 25న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ 2వ ప్రకటన విడుదల చేసాను. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెంటనే అనుకూలంగా ప్రతిస్పందించడం ఆహ్వానించదగిన అంశం. కానీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ వచ్చిన వ్యతిరేక ప్రతిస్పందన చింతనీయంగా ఉంది. కాల్పుల విరమణ ప్రసక్తే లేదనీ, మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టకుండా వారితో శాంతి చర్చలు జరిపే అవకాశం లేదని కేంద్ర హెూంశాంఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి-రాష్ట్ర హెూంమంత్రి విజయ్ శర్మ ప్రకటించారు. ఎటువంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధమని విజయ్ శర్మ పదే పదే చేసిన ప్రకటనలకు భిన్నంగా కాల్పుల విరమణ ప్రకటించకుండానే మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టాలని షరతు పెట్టారు. నిజానికి మా పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం తెలంగాణ, ఛత్తీస్ గఢ్ లకు పరిమితమైలేదు. దేశవ్యాప్తంగా దాదాపు 16 రాష్ట్రాల్లో మా పార్టీ పని చేస్తోంది. అందువల్ల శాంతి చర్చల విషయంలో కేంద్ర ప్రభుత్వ హెూంమంత్రి గౌరవనీయులు అమిత్ షా ప్రతిస్పందించాల్సి వుంది. ఆయన ప్రతిస్పందిస్తే ఉపయోగం ఉంటుంది. మా పార్టీ 2002 నుంచే శాంతి చర్చల పట్ల తన వైఖరిని ప్రకటిస్తూ వచ్చింది. 2004లో ప్రజల, ప్రజాస్వామికవాదుల డిమాండ్ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మా పార్టీతో చర్చలు జరిపినప్పటికీ వాటిని చివరి వరకు కొనసాగించకుండా చర్చల నుంచి ఏకపక్షంగా వైదొలిగింది. ఆనాడు ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితమైంది. కానీ 2010లో దేశంలోని పౌరసమాజం, ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి మేరకు మా పార్టీ కేంద్రకమిటీ వైపు నుంచి కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి చర్చల కోసం కృషి చేస్తున్న మా పార్టీ అధికార ప్రతినిధి కామ్రేడ్ ఆజాద్ ను కుట్రపూరితంగా పట్టుకుని హత్య చేసింది. ఈ చర్చల ప్రక్రియలో భాగంగానే పశ్చిమ బెంగాల్ లో మా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రాంజీ (మల్లోల కోటేశ్వర్లు)ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయి. శాంతి చర్చల ప్రక్రియను భగ్నం చేసాయి. ఆనాటి నుంచి ఈనాటి వరకు శాంతి చర్చల విషయంలో మా పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. మా పార్టీ ఎల్లప్పుడూ శాంతి చర్చలకు సిద్ధంగానే ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎన్నడూ అలాంటి ప్రయత్నాలు చేయలేకపోవడం చింతనీయం. నేడు ఆపరేషన్ కగార్ లో మా పార్టీ నాయకత్వం-కేడర్లతో పాటు పెద్ద సంఖ్యలో ఆదివాసుల్ని హత్య చేయడమే కాకుండా మా పార్టీకీ, ఆదివాసుల అస్తిత్వానికి పెనుసవాలు ఎదురైన మాట వాస్తవమే. కానీ ఇందువల్లనే మా పార్టీ శాంతి చర్చలపై పత్రికా ప్రకటనలు గుప్పిస్తోందని గోదీ మీడియా చేస్తున్న విష ప్రచారంలో ఇసుమంత కూడా వాస్తవం లేదు. బాధ్యత కలిగిన ఈ దేశవాసుల నుంచి వచ్చిన ప్రస్తావనను మేము హృదయపూర్వకంగా స్వీకరిస్తూ, వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారికి నేను ఒక మెసేజ్ పంపాను. దానినే వారు పత్రిక ప్రకటనగా విడుదల చేసారు. అదే మార్చి 28న (2025) విడుదలైన పత్రికా ప్రకటన. తెలంగాణలో ప్రత్యేకించి అనేక వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, శాంతికాముకులు సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిపై అర్బన్ నక్సల్స్ ముద్ర వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది సరైంది కాదు. తెలంగాణ ప్రభుత్వానికి (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఉండడం వలన శాంతి చర్చల గురించి ముందు నుంచి తెలిసి వుండడం వలన శాంతి చర్చల ప్రస్తావనకు వెంటనే అనుకూలంగా స్పందించింది. కాల్పులు విరమించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాల్సిందిగా ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసారు. కాకతాళీయంగా అదే సమయంలో జరుగుతున్న భారత రాష్ట్ర సమితి (బీ.ఆర్.ఎస్.) రజతోత్సవ సభలకు హాజరైన లక్షలాది మంది ప్రజలను ఉద్దేశించి ఆ పార్టీ అధినేత గౌరవనీయులు కేసీఆర్ అడిగిన ప్రశ్నకు జవాబుగా మావోయిస్టులతో చర్చల జరపాలని ప్రజలు నినదించారు. నేడు దేశంలో లక్షలాది మంది ప్రజలు శాంతి చర్చలను కోరుకుంటున్నారు. అంతర్జాతీయంగా పలు దేశాల్లో వివిధ మావోయిస్టు పార్టీల, ప్రజాస్వామిక సంస్థలతో పాటు కార్మికులు, రైతాంగం, మధ్యతరగతి ప్రజలు కూడా మన దేశంలో మావోయిస్టులతో గౌరవనీయులైన మోదీ ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నేను ఏప్రిల్ 25న రెండవ ప్రకటన విడుదల చేసాను. శాంతి చర్చలకు నేను విడుదల చేసిన ప్రకటనలను మా పార్టీ బలహీనతగా గోదీ మీడియా విష ప్రచారం చేయడం వారి కార్పొరేట్ స్వభావాన్నే మరోసారి బహిర్గతం చేసింది తప్ప మరొకటి కాదు. ఇకపోతే, నా 2వ ప్రకటనకు ప్రతిస్పందనగా గౌరవనీయులు బండి సంజయ్, విజయ్ శర్మల ప్రతిస్పందనలో మాట్లాడిన విషయాలు చింతనీయం. వాటిలో ఏమాత్రం వాస్తవాలు లేవు. రాజ్యహింసకు ప్రతిస్పందనగానే మా పార్టీ సాయుధ పోరాటానికి దిగిందనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తూ మావోయిస్టులను, ఆదివాసీ గైరాదివాసీ ప్రజలను వందలాది మందిని హత్య చేసింది, చేస్తోంది. మే 7వ తేదీన కర్రెగుట్టల్లో ప్రభుత్వ సాయుధ బలగాలు పాశవికంగా నిర్వహించిన హత్యాకాండలో 22 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దీంతో కర్రెగుట్టల ఆపరేషన్ లో అమరులైనవారి మా కామ్రేడ్స్ సంఖ్య 26కు చేరుకుంది. ఒక వైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగా ఈ విధంగా హత్యాకాండ కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించాల్సిందిగా దేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం. నిజానికి తుపాకులు పట్టుకునే వారిని కాల్చిచంపే అధికారాన్ని ఏ చట్టమూ ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఈ వాస్తవాన్ని వారు కప్పిపెట్టేందుకు, సత్యాన్ని తలకిందులు చేసేందుకు పడరాని పాట్లు ఎందుకు పడుతున్నారో వారికే తెలియాలి, కానీ ఇందులో వారు ఎన్నడూ సఫలం కాలేరు. ఇక మేము ఆయుధాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసే విషయానికి వస్తే - ఈ విషయంపై మా పార్టీలో ఏ ఒక్కరో నిర్ణయం తీసుకోలేరు. మా పార్టీ ప్రజాస్వామికంగా పని చేసే పార్టీ. ఆపరేషన్ కగార్ లో లక్షలాది మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు మా ఉద్యమ ప్రాంతాలను చుట్టిముట్టి వున్న స్థితిలో మా పార్టీలో కనీసం కోర్ అయినా సమావేశమై ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. అందువల్లనే సమయావధితో కూడిన కాల్పుల విరమణను నేను ప్రతిపాదించాను. ప్రజలకుగానీ, మా పార్టీ కేడర్లకుగానీ రక్షణ లేని పరిస్థితుల్లో ఆయుధాలు విడిచిపెట్టి ప్రభుత్వంతో చర్చలకు రావడం అసాధ్యమని పేర్కొన్నాను. కనుక రెండు పక్షాల నుంచి కాల్పుల విరమణ ప్రకటిస్తే మా పార్టీ కేంద్ర నాయకత్వం, కోర్ కలుసుకుని చర్చించుకుని, అన్ని విషయాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుంది. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని ఇప్పటికైనా సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి మా పార్టీతో శాంతి చర్చలకు అంగీకరించాల్సిందిగా కోరుతున్నాను. ఈ విషయాన్ని మా పార్టీ దండకారణ్య ఉత్తర్-పశ్చిమ్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ కామ్రేడ్ రూపేష్ పత్రికా ప్రకటనల ద్వారా, లెటర్స్ ద్వారా ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మకి తెలియజేసాడు. వీటిపై ఎప్పటికప్పుడు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బ్రీఫింగ్ చేస్తూనే ఉన్నాడు. అయినప్పటికీ ఏవిధంగానైనా మా పార్టీని మార్చి 31, 2026 నాటికి నిర్మూలించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ ను గౌరవనీయులైన మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అయితే ఈ లక్ష్యాన్ని అది సాధించడం అసాధ్యమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నాను. కాల్పులు విరమణ చేస్తే మావోయిస్టుల బలపడతారని గౌరవనీయులైన మోదీ ప్రభుత్వం, గోదీ మీడియా ప్రచారం చేస్తున్నాయి. ఇది వాస్తవం కాదు. ఏ దేశంలోనయినా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే విప్లవకారులు బలపడేందుకు పునాది కల్పిస్తాయి. సమాజంలో భూమి సమస్య, ఆకలి, పేదరికం, సామాజిక ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మహిళ సమస్య, దళిత సమస్య (అంటరానితనం), కుల సమస్య, జాతుల సమస్య తదితర మౌలిక సమస్యలున్నంత వరకూ ఈ పునాది ఉంటుంది. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విప్లవకారులు బలపడే అవకాశముండదు. మా పార్టీ ముందుకు తెచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే శాంతి చర్చలు జరపి, సమస్యలకు సరైన పరిష్కారాలను కనుగొని ఒక ఒప్పందానికి వస్తే విప్లవోద్యమ ప్రాంతాల్లో రాజ్యహింసకు, మా సాయుధ పోరాటానికి పునాది లేకుండా పోతుంది. శాంతి చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి గౌరవనీయులైన మోదీ ప్రభుత్వం సముఖమా, కాదా, స్పష్టం చేయాలి. ఈ సందర్భంగా ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శాంతి చర్చలు జరపాల్సిందిగా గౌరవనీయులైన మోదీ ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రావాల్సిందిగా భారతదేశవాసులకు, విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులకు, శాంతికాముకులకు జర్నలిస్టులకు, సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు, ఆదివాసీ శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తోందని అభయ్ అధికార ప్రతినిధి కేంద్ర కమిటీ, భాకపా (మావోయిస్టు) ఒక ప్రకటనలో తెలిపారు.



చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నేను ఏప్రిల్ 25న రెండవ ప్రకటన విడుదల చేసాను. శాంతి చర్చలకు నేను విడుదల చేసిన ప్రకటనలను మా పార్టీ బలహీనతగా గోదీ మీడియా విష ప్రచారం చేయడం వారి కార్పొరేట్ స్వభావాన్నే మరోసారి బహిర్గతం చేసింది తప్ప మరొకటి కాదు.

ఇకపోతే, నా 2వ ప్రకటనకు ప్రతిస్పందనగా గౌరవనీయులు బండి సంజయ్, విజయ్ శర్మల ప్రతిస్పందనలో మాట్లాడిన విషయాలు చింతనీయం. వాటిలో ఏమాత్రం వాస్తవాలు లేవు. రాజ్యహింసకు ప్రతిస్పందనగానే మా పార్టీ సాయుధ పోరాటానికి దిగిందనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తూ మావోయిస్టులను, ఆదివాసీ-గైరాదివాసీ ప్రజలను వందలాది మందిని హత్య చేసింది, చేస్తోంది. మే 7వ తేదీన కర్రెగుట్టల్లో ప్రభుత్వ సాయుధ బలగాలు పాశవికంగా నిర్వహించిన హత్యాకాండలో 22 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దీంతో కర్రెగుట్టల ఆపరేషన్ లో అమరులైనవారి మా కామ్రేడ్స్ సంఖ్య 26కు చేరుకుంది. ఒక వైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగా ఈ విధంగా హత్యాకాండ కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించాల్సిందిగా దేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం. నిజానికి తుపాకులు పట్టుకునే వారిని కాల్చిచంపే అధికారాన్ని ఏ చట్టమూ ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఈ వాస్తవాన్ని వారు కప్పిపెట్టేందుకు, సత్యాన్ని తలకిందులు చేసేందుకు పడరాని పాట్లు ఎందుకు పడుతున్నారో వారికే తెలియాలి, కానీ ఇందులో వారు ఎన్నడూ సఫలం కాలేరు.

ఇక మేము ఆయుధాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసే విషయానికి వస్తే - ఈ విషయంపై మా పార్టీలో ఏ ఒక్కరో నిర్ణయం తీసుకోలేరు. మా పార్టీ ప్రజాస్వామికంగా పని చేసే పార్టీ. ఆపరేషన్ కగార్ లో లక్షలాది మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు మా ఉద్యమ ప్రాంతాలను చుట్టిముట్టి వున్న స్థితిలో మా పార్టీలో కనీసం కోర్ అయినా సమావేశమై ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. అందువల్లనే సమయావధితో కూడిన కాల్పుల విరమణను నేను ప్రతిపాదించాను. ప్రజలకు గానీ, మా పార్టీ కేడర్లకు గానీ రక్షణ లేని పరిస్థితుల్లో ఆయుధాలు విడిచిపెట్టి ప్రభుత్వంతో చర్చలకు రావడం అసాధ్యమని పేర్కొన్నాను. కనుక రెండు పక్షాల నుంచి కాల్పుల విరమణ ప్రకటిస్తే మా పార్టీ కేంద్ర నాయకత్వం/కోర్ కలుసుకుని చర్చించుకుని, అన్ని విషయాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుంది. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని ఇప్పటికైనా సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి మా పార్టీతో శాంతి చర్చలకు అంగీకరించాల్సిందిగా కోరుతున్నాను.

ఈ విషయాన్ని మా పార్టీ దండకారణ్య ఉత్తర్-పశ్చిమ్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ కామ్రేడ్ రూపేష్ పత్రికా ప్రకటనల ద్వారా, లెటర్స్ ద్వారా ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ గారికి తెలియజేసాడు. వీటిపై ఎప్పటికప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు బ్రీఫింగ్ చేస్తూనే ఉన్నాడు. అయినప్పటికీ ఏవిధంగానైనా మా పార్టీని మార్చి 31, 2026 నాటికి నిర్మూలించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ ను గౌరవనీయులైన మోదీ గారి ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అయితే ఈ లక్ష్యాన్ని అది సాధించడం అసాధ్యమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నాను.

కాల్పులు విరమణ చేస్తే మావోయిస్టుల బలపడతారని గౌరవనీయులైన మోదీ గారి ప్రభుత్వం, గోదీ మీడియా ప్రచారం చేస్తున్నాయి. ఇది వాస్తవం కాదు. ఏ దేశంలోనయినా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే విప్లవకారులు బలపడేందుకు పునాది కల్పిస్తాయి. సమాజంలో భూమి సమస్య, ఆకలి, పేదరికం, సామాజిక ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మహిళ సమస్య, దళిత సమస్య (అంటరానితనం), కుల సమస్య, జాతుల సమస్య తదితర మౌలిక సమస్యలున్నంత వరకూ ఈ పునాది ఉంటుంది. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విప్లవకారులు బలపడే అవకాశముండదు. మా పార్టీ ముందుకు తెచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే శాంతి చర్చలు జరపి, సమస్యలకు సరైన పరిష్కారాలను కనుగొని ఒక ఒప్పందానికి వస్తే విప్లవోద్యమ ప్రాంతాల్లో రాజ్యహింసకు, మా సాయుధ పోరాటానికి పునాది లేకుండా పోతుంది. శాంతి చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి గౌరవనీయులైన మోదీ గారి ప్రభుత్వం సముఖమా, కాదా, స్పష్టం చేయాలి.

ఈ సందర్భంగా ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి శాంతి చర్చలు జరపాల్సిందిగా గౌరవనీయులైన మోదీ గారి ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రావాల్సిందిగా భారతదేశవాసులకు, విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులకు, శాంతికాముకులకు జర్నలిస్టులకు, సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు, ఆదివాసీ శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

Abhay

అభయ్,


అధికార ప్రతినిధి,

కేంద్ర కమిటీ,

భాకపా (మావోయిస్టు)

# త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే..!

ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కియా క్లావిస్ ఈవీ: కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9: భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ : మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా



పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. టాటా హారియర్ ఈవీ: 2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.

# కరేజ్, కాంపాసన్, కమిట్‌మెంట్‌తో మహిళలు ముందుకు సాగాలి






**రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క)**
**రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం**
**అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం**
**గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర, పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్, సౌండ్ షో ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని , అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వం తో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి మనలను డయాస్ మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2027 ప్రపంచకప్‌కు కోహ్లీ, రోహిత్ డౌటే..

టీం ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర అవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి అభిమానులు ఎంత మనస్తాపానికి గురయ్యారు. గత ఏడాది జరిగిన టి-20 ప్రపంచకప్ విజయం తర్వాత వీరిద్దరు టి-20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు టెస్టుల నుంచి తప్పుకోవడంతో కేవలం వన్డేల్లో మాత్రమే వీరిరువురి ఆట చూసే ఛాన్స్ ఫ్యాన్స్‌కి లభిస్తుంది. రోహిత్ కెప్టెన్సీలో టి-20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంత చేసుకుంది. వన్డే ప్రపంచకప్ కూడా ఫైనల్స్‌కు వెళ్లి చేజార్చుకుంది. ఇప్పుడు రోహిత్, విరాట్ టార్గెట్ వన్డే ప్రపంచకప్పే. అయితే ఇది జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని టిం ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇద్దరు వన్డేల్లో గొప్ప ఆటగాళ్లని, 2027ల సెలక్షన్ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో మనం చెప్పలేమని అన్నారు. "రోహిత్, కోహ్లీ ప్రపంచకప్ జట్టులో ఉంటారో లేదో.. చెప్పలేం. ఒకవేళ సెలక్షన్ కమిటీ వాళ్లపై నమ్మకం ఉంచితే ఇద్దరు మరో ప్రపంచకప్ ఆడుతారు. నా అభిప్రాయం ప్రకారం అయితే.. వాళ్లు 2027 ప్రపంచకప్ ఆడరు. వచ్చే ఏడాది ఒకవేళ వాళ్లిద్దరు మంచి ఫామ్‌లోకి వస్తే.. అది కూడా శతకాలు బాదితేనే అప్పుడు దేవుడు కూడా వాళ్లను జట్టు నుంచి దూరం చేయలేడు" అని గవాస్కర్ పేర్కొన్నారు.



# పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహిస్తాం

పంజాబ్, ఢిల్లీ జట్ల ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌ను బిసిసిఐ అర్ధాంతరంగా నిలిపివేసింది. భారత్-పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బిసిసిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్‌లో అర్ధాంతంగా నిలిచిన మ్యాచ్ గురించి బిసిసిఐ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో బిసిసిఐ ఆ మ్యాచ్‌ను తిరిగి మళ్లీ నిర్వహిస్తామని మంగళవారం ప్రకటించింది. ఆరోజు మ్యాచ్ నిలిచే సమయానికి పంజాబ్ జట్టు 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. సాధారణంగా మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. కానీ, రెండు టీమ్‌లకు పాయింట్లు కేటాయించడంపై బిసిసిఐ స్పందించలేదు. మే 24న జైపూర్‌లో పంజాబ్, ఢిల్లీ తలపడనున్నట్లు తాజాగా ప్రకటించింది. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్ ప్రకారం బెంగుళూరు, జైపూర్, ఢిల్లీ, లక్నో, అహ్మదాబాద్, ముంబయిల్లో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న జరగనుంది.







# డబ్ల్యూటిసి ఫైనల్ కోసం జట్టును ప్రకటించిన ఆసీస్

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం ఆస్ట్రేలియా 15 మంది సభ్యులతో జట్టును ప్రకటించింది. వచ్చే నెలలో లార్డ్స్‌లో జరిగే డబ్ల్యూటిసి ఫైనల్ లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా జట్టు తలపడనుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా తుది జట్టును వెల్లడించింది. రెగ్యులర్ ఆటగాళ్లందరూ జట్టులో ఉన్నారు. మిచెల్ మార్ష్ గాయపడటంతో అతని స్థానంల బ్యూ వెబ్‌స్టర్ ఆల్ రౌండర్ గా జట్టులో చోటు దక్కించుకున్నాడు. కామెరాన్ గ్రీన్ కూడా చాలా గ్యాప్ తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. సామ్ కాన్‌స్టాస్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. మార్నస్ లాబుసేన్ డబ్ల్యూటిసి ఫైనల్‌లో ఓపెనర్ గా వచ్చే అవకాశం ఉంది. గత సీజన్‌లో ఆస్ట్రేలియా తరపున రిజర్వ్ పేసర్లుగా వ్యవహరించిన సీన్ అబాట్, మైఖేల్ నేసర్‌లను జట్టులోకి తీసుకోలేదు. అన్‌క్యాప్డ్ ప్లేయర్ బ్రెండన్ డాగెట్ ను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. కాగా, స్వదేశంలో భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో 3-1 తేడాతో విజయం సాధించిన తరువాత 67.54 పాయింట్లతో ఆస్ట్రేలియా రెండవ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత శ్రీలంకలో జరిగిన సరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ సీజన్ లో అద్భుత ఆటతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికా తొలిసారి డబ్ల్యూటిసి ఫైనల్ కు చేరుకుంది.

# దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల ప్రకటన




ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తమ తమ జట్లను ప్రక టించాయి. 2025 డబ్ల్యుటిసి ఫైనల్ లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి 15వరకు జరగనుంది. ఇరుజట్లు 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్ల వివరాలను వెల్లడించాయి. గాయం కారణంగా శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్, పాట్ కమిన్స్ జట్టులోకి ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాగే ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, పేసర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయం నుంచి కోలుకుని టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. ఇక స్పిన్నర్ మ్యాట్ కుహ్నెమన్‌కు కూడా ఆసీస్ సెలక్టర్లు డబ్ల్యూటిసి ఫైనల్ ఆడే జట్టులో చోటు దక్కింది. ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బవుమా ఎంపికవ్వగా.. పేసర్లు రబడా, ఎన్గిడి తిరిగి టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నారు. 2023-25 డబ్ల్యుటిసి టెస్ట్‌లో భాగంగా దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్రస్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌ల్లో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు అర్హత సాధించాయి.

## విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ

ఇంగ్లండ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు చేదు వార్త. టీమిండియా రన్ మెషిన్, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్‌లో విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో సోమవారం భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. "14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా.. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీని నుంచి వైదొలుగుతున్నా.." అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు. కాగా.. గతేడాది టి20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లీ, జడేజా ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇటీవల రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా కోహ్లీ కూడా రిటైర్ అవుతున్నట్లు బిసిసిఐ సమాచారమిచ్చాడు. 2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లీ.. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85సగటుతో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో 46.85 సగటు సాధించిన నాల్గో బ్యాటర్ కోహ్లీ మాత్రమే. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగుల మైలురాయికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బాలయ్యని మెప్పించిన తమిళ దర్శకుడు?

ఇటీవలే అజిత్‌కి గుడ్ బ్యాడ్ అగ్లీ రూపంలో బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ఇటీవలే బాలకృష్ణకో కథ చెప్పారనే ప్రచారం చెన్నై వర్గాల్లో జోరుగా జరుగుతోంది. పాయింట్ నచ్చిందని, ఫుల్ నెరేషన్ విన్నాక నిర్ణయం తీసుకుందామని ఇద్దరూ అనుకున్నట్టుగా వాటి సారాంశం. నిజానికి అజిత్ తోనే ఆధిక్ మరో మూవీ ప్లాన్ చేసుకున్నాడు. కాకపోతే వెంటనే కార్యరూపం దాల్చడం గురించి అనుమానాలున్నాయి. తన వింటేజ్ హీరోయిజంని అభిమానులకు నచ్చేలా చూపించిన ఇతని మీద అజిత్ కు విపరీతమైన నమ్మకం వచ్చేసింది. సిరుతై శివలాగా వరసగా ఛాన్సులివ్వడానికి రెడీగా ఉన్నారట.వినడానికి బాగానే ఉంది ఆధిక్ రవిచంద్రన్ ది డిఫరెంట్ స్టైల్. మన ప్రేక్షకులకు అంత ఈజీగా కనెక్ట్ అవ్వవు. ఒరిజినల్ వెర్షన్లు ఎలా ఆడాయనేది పక్కనపెడితే మార్క్ ఆంటోనీ, గుడ్ బ్యాడ్ అగ్లీ రెండూ తెలుగులో డిజాస్టరయ్యాయి. ఎక్కువగా ఎలివేషన్లు, ట్విస్టింగ్ స్క్రీన్ ప్లే మీద ఆధారపడే ఈ యువ దర్శకుడు బాలయ్య స్వాగ్ ని ఎలా ఒడిసిపట్టుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతానికి గాసిప్ స్టేజిలోనే ఉంది కాబట్టి నిర్ధారణ చెప్పలేం. అఖండ 2 అయ్యాక బాలకృష్ణ వెంటనే గోపీచంద్ మలినేని సినిమాతో బిజీ కాబోతున్నారు. ఆ తర్వాత ఆదిత్య 999 మ్యాక్స్ సిద్ధంగా ఉంటుంది. అనిల్ రావిపూడి కూడా ఒక స్టోరీ సిద్ధం చేస్తున్నారట. ఇంత టైట్ షెడ్యూల్‌లో బాలయ్య తమిళ దర్శకుడికి ఛాన్స్





ఇవ్వడం విశేషమే. ఫ్యాన్స్ కోణంలో చూస్తే ఇలాంటి కలయికలు జరగడం అవసరమే. అఖండ నుంచి బాలకృష్ణ గేరు మార్చి కొత్త తరం దర్శకులతో సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

## అంచనాలు తగ్గించుకున్న సితారే



అమీర్ ఖాన్ గంపెడాశలు పెట్టుకున్న సితారే జమీన్ పర్ ట్రైలర్ విడుదలయ్యింది. రిలీజ్ డేట్ ఇంకా నెల రోజులకు పైగానే ఉన్నా హైప్ ప్లస్ బిజినెస్ కోసం అమీర్ చాలా త్వరగా వదిలేశారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఫ్యాన్స్ లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. మూడున్నర నిమిషాల సుదీర్ఘమైన ట్రైలర్ లో కథ మొత్తం చెప్పేశారు. తన ప్రవర్తన కారణంగా బాస్కెట్ బాల్ కోచ్ కు కోర్టు విచిత్ర శిక్ష విధిస్తుంది. అదేంటంటే మానసిక ఎదుగుదల సరిగా లేని ఒక బృందానికి కోచింగ్ ఇవ్వడం. ఇష్టం లేకపోయినా బాధ్యతను తీసుకున్న సదరు కోచ్ కు మొదటి రోజు నుంచే చుక్కలు కనిపిస్తాయి. చిత్ర విచిత్రంగా ఉన్న వాళ్ళ ప్రవర్తనలను ఒక తాటిపైకి తీసుకొచ్చి మ్యాచ్ ఎలా గెలిపించాడనే పాయింట్ మీద సితారే జమీన్ పర్ నడుస్తుంది. కాన్సెప్ట్ పరంగా చూస్తే తారే జమీన్ పర్, చెక్ దే ఇండియా, దంగల్ లాంటి చాలా సినిమాల షేడ్స్ ఇందులో కనిపించాయి. కాకపోతే ఇక్కడ మెంటల్ డిసేబుల్డ్ కాన్సెప్ట్ తప్ప మిగిలిన డ్రామా అంతా చాలాసార్లు చూసినట్టే అనిపిస్తుంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇవే తరహా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిస్ట్ గా అమీర్ తనవరకు న్యాయం చేసేలా ఉన్నా కంటెంట్ మాత్రం పాత సీసాలో కాసింత కొత్త సారాలా కనిపిస్తున్న మాట వాస్తవం .బాలీవుడ్ బాక్సాఫీస్ కు అమీర్ ఖాన్ కొత్త ఉత్సాహం తెస్తాడనే ఆశతో బయ్యర్లు ఎదురు చూస్తున్నారు. చావా తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దక్కలేదు. తర్వాత వచ్చినవి అంతంత మాత్రంగా ఆడాయి. కేసరి చాప్టర్ 2, రైడ్ 2 కొంత వరకు బాగానే వెళ్తున్నా వంద కోట్లు దాటేందుకు కిందా మీద పడ్డాయి కనక వాటిని ఇండస్ట్రీ హిట్స్ గా పరిగణించలేని పరిస్థితి.

## హాయ్ నాన్న దర్శకుడికి విజయ్ 'ఎస్' ?



మొన్నటి ఏడాది నాని హాయ్ నాన్నతో ఎమోషనల్ హిట్టు కొట్టిన దర్శకుడు శౌర్యువ్ కొత్త సినిమా ఎవరితో చేస్తాడనే సస్పెన్స్ ఇప్పటిదాకా కొనసాగుతూనే ఉంది. సంవత్సరం దాటిపోయినా ఎలాంటి అప్డేట్ లేకపోయింది. జూనియర్ ఎన్టీఆర్ కోసం ఒక పవర్ ఫుల్ సబ్జెక్టు సిద్ధం చేసుకున్న శౌర్యువ్ దాని కోసం శతవిధాలా ప్రయత్నించాడు కానీ తారక్ డేట్స్ ఇప్పట్లో దొరికేలా లేకపోవడంతో ఇప్పుడు రూటు మార్చుకుని అదే కథని విజయ్ దేవరకొండతో తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నాడని సమాచారం. రౌడీ జనార్ధనా, మైత్రి మూవీ మేకర్స్ తీస్తున్న ప్యాన్ ఇండియా మూవీ తర్వాత ఇదే ఉండొచ్చని లేటెస్ట్ అప్డేట్.ఇప్పటికైతే అధికారిక సమాచారం లేదు కానీ చర్చలు దాదాపుగా కొలిక్కి వచ్చాయట. గతంలో గౌతమ్ తిన్ననూరి చెప్పిన స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అనౌన్స్ మెంట్ స్టేజి లో రామ్ చరణ్ డ్రాపైన సంగతి తెలిసిందే. దాంతో అతను విజయ్ దేవరకొండతో చేతులు కలిపాడు. అదే కింగ్ డమ్. రెండూ ఒకే కథేనని సన్నిహిత వర్గాల మాట. ఇప్పుడు తారక్ నో అనుకున్న ప్రాజెక్టుని సైతం రౌడీ హీరో టేకప్ చేయడం ఆసక్తి రేపుతోంది. బ్యానర్ తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది కానీ బుచ్చిబాబు ఇప్పుడు తీస్తున్న పెద్ది కూడా ఒకప్పుడు జూనియర్ కు చెప్పిందేననే ప్రచారాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. సరే ఎవరికి రాసిపెట్టింది వాళ్లకు చెందుతుందనే తరహాలో ఇంతకు ముందు ఎన్నో బ్లాక్ బస్టర్లు ఒక హీరో నుంచి ఇంకో హీరోకు మారిపోవడం చూస్తూనే ఉన్నాం. యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో శౌర్యువ్ రాసుకున్న స్క్రిప్ట్ చాలా డిఫరెంట్ గా ఉంటుందట.

## బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తా

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్ గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. భైరవం మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. ఈ మల్టీస్టారర్ సినిమాలో నటించడం మరచిపోలేని అనుభూతినిచ్చింది. హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్‌లు తమిళ్ మాట్లాడతారు. దీంతో ఈ సినిమాలో నటించడం సులభంగా అనిపించింది. ముగ్గురు హీరోలు అద్భుతంగా నటించారు. శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నాకు డ్యాన్స్ చాలా ఇష్టం. ఇందులో రెండు డాన్సింగ్ నెంబర్స్ ఉన్నాయి. ఆ రెండు కూడా నాకు ఫేవరెట్. - నిర్మాత రాధమోహన్ ప్రతిరోజు సెట్‌కి వచ్చేవారు. షూటింగ్‌ని చాలా ఎంజాయ్ చేసేవారు. విజయ్ కనకమేడల - చాలా మంచి క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనకు ఆర్టిస్టుల నుంచి ఎలాంటి నటనను రాబట్టు కోవాలో తెలుసు"అని అన్నారు.

## వీరమల్లు విడుదలకు ముహూర్తం కుదిరింది

వాయిదాల మీద వాయిదాలతో అభిమానుల సహనానికి పెద్ద పరీక్ష పెడుతూ వచ్చిన హరిహర వీరమల్లు విడుదల తేదీ వ్యవహారం చివరి ఘట్టానికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి వస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 13 ఈ ప్యాన్ ఇండియా మూవీ రిలీజ్ చేసేందుకు నిర్మాత ఏఎం రత్నం ఏర్పాట్లు మొదలుపెట్టినట్టు సమాచారం. బయ్యర్ల దగ్గర బిజినెస్ డీల్స్ పూర్తి చేయడానికి రిలీజ్ డేట్ కీలకం కాబట్టి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ముందు జూన్ మొదటి వారమే అనుకున్నారు కానీ టైం సరిపోదనే ఉద్దేశంతో రెండో వారానికి షిఫ్ట్ అయినట్టు ఇన్ సైడ్ న్యూస్. ఒకరకంగా ఇది మంచి డేటే. ఎందుకంటే ఫస్ట్ వీక్ లో కమల్ హాసన్ తగ్ లైఫ్ వస్తుంది. జూన్ 20 కుబేర ఉంది. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. సో ఉభయకుశలోపరి సూత్రం ప్రకారంగా ఇది సేఫ్ గేమ్ అవుతుంది. పాజిటివ్ టాక్ వస్తే పవన్ ఎంతలేదన్నా రెండు వారాలకు పైగానే స్ట్రాంగ్ రన్ రాబడతాడు. బ్లాక్ బస్టర్ అనిపించుకుంటే నెల రోజులు నిశ్చింతగా ఉండొచ్చు. టీమ్ అయితే ఆ నమ్మకంతోనే ఉంది. ప్రస్తుతం ట్రైలర్ కట్ పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కన్సర్ట్ కోసం లండన్ వెళ్లిన కీరవాణి తిరిగి రాగానే రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. విడుదల తేదీకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సో హరిహర వీరమల్లు పార్ట్ 1 స్పిరిట్ వర్సెస్ స్వోర్డ్ కు రంగం సిద్ధమైనట్టే. ఓజి ఎలాగూ సెప్టెంబర్ లో వచ్చే సూచనలు ఉన్నాయి కనక మధ్యలో మూడు నెలల గ్యాప్ సరిపోతుంది.



## ఓటీటీలో 'తుడరుమ్'.. కాస్త ఆగాల్సిందే

ఈ రోజుల్లో సౌత్ ఇండియన్ సినిమాలన్నీ దాదాపుగా థియేటర్లలో విడుదలైన నెల రోజులకే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. ఏవో కొన్ని పాన్ ఇండియా సినిమాలకు తప్ప నెల రోజులకు మించి విండో ఉండట్లేదు. కొన్ని సినిమాలను మూడు వారాలకే ఓటీటీలోకి తీసుకొస్తున్న సందర్భాలు కూడా ఉంటున్నాయి. థియేటర్లలో డిజాస్టర్ అయ్యాక ముందు చేసుకున్న ఒప్పందాన్ని రివైజ్ చేసి ఇంకా ముందే డిజిటల్‌గా రిలీజ్ చేసిన సినిమాలున్నాయి. ఐతే అరుదుగా కొన్ని సినిమాల విషయంలో మాత్రం డిజిటల్ రిలీజ్ వాయిదా పడుతుంటుంది. థియేటర్లలో బాగా ఆడుతుండడంతో ఒప్పందాలు మార్చి.. కొంచెం ఆలస్యంగా ఓటీటీలో రిలీజ్ చేస్తుంటారు. గత ఏడాది చాలా పెద్ద హిట్ అయిన 'అమరన్' సినిమా విషయంలో ఇలాగే చేశారు. రెండు వారాలు ఆలస్యంగా ఓటీటీలో రిలీజ్ చేశారు. ఇప్పుడు మరో చిత్రం ఇదే బాటలో నడవబోతోంది. మలయాళంలో ఇటీవల బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మోహన్ లాల్ సినిమా 'తుడరుమ్'ను ముందు అనుకున్నట్లు ఈ నెల చివరి వారంలో డిజిటల్‌గా రిలీజ్ చేయట్లేదు. గత నెల 25న పెద్దగా అంచనాలు లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. అదిరే టాక్ తెచ్చుకుని అద్భుతమైన వసూళ్లు రాబట్టింది. రూ.200 కోట్ల వసూళ్లకు ఆ సినిమా చేరువగా ఉంది. ఒక్క కేరళలోనే వంద కోట్ల వసూళ్లతో ఆల్ టైం రికార్డు కూడా నెలకొల్పింది. విడుదలైన మూడో వారంలోనూ సినిమా జోరు తగ్గట్లేదు. దాని ఊపు చూస్తే ఇంకో రెండు వారాలు మంచి వసూళ్లు రాబట్టేలా ఉంది.



## శ్రీవిష్ణుకి కలిసొస్తున్న 'నో ఈవెంట్' సెంటిమెంట్

సైలెంటుగా వచ్చి సింగిల్ గా కలెక్షన్లు కొల్లగొడుతున్న శ్రీవిష్ణు మరో హిట్టుని ఖాతాలో వేసుకున్నాడు. పోటీలేని అవకాశాన్ని బ్రహ్మాండంగా వాడుకుని మొదటి వారం కాకుండానే పదిహేను కోట్ల గ్రాస్ దాటేసి ఇంకో సూపర్ వీకెండ్ కోసం ఎదురు చూస్తున్నాడు. కాంపిటీషన్ లో ఉన్న శుభం కన్నా చాలా మెరుగ్గా సింగిల్ వసూళ్లు ఉండగా ముందే ఊహించినట్టు జగదేకవీరుడు అతిలోకసుందరి రీ రిలీజ్ ప్రభావం మొదటి రెండు మూడు రోజులైతే కనిపించింది. వారాంతం కాగానే చిరు శ్రీదేవి సెలవు తీసుకోగా సింగిల్ ఇంకా బలంగా ఊపందుకుంది. టీమ్ ప్రమోషన్ల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పరుగులు పెడుతోంది. ఇదిలా ఉండగా సింగిల్ కు విడుదలకు ముందు ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయలేదు. సాధ్యపడలేదో లేక టైం తక్కువనుకున్నారో ఏమో కానీ ఫన్ బ్లాస్ట్ పేరుతో చిన్న వేడుక నిర్వహించి టీమ్ సభ్యులు పరిమిత ఆహ్వానితుల మధ్య సెలబ్రేషన్ చేసుకున్నారు. ఇంతకు ముందు సామజవరగమనకు సైతం ప్రీ రిలీజ్ చేయలేదు. విచిత్రంగా ఈ రెండు సినిమాలు విజయం సాధించడం గమనార్హం. అయితే మధ్యలో స్వాగ్ కి వేడుక జరిగింది. బాక్సాఫీస్ ఫలితం తెలిసిందే. ప్రతిసారి ఇలాగే జరుగుతుందని కాదు కానీ కాకతాళీయంగా సామజవరగమన, సింగిల్ రెండింటికి ఇలా జరగడం, ఒకే రిజల్ట్ అందుకోవడం విచిత్రమే. ఫైనల్ రన్ ఇంకా దూరంగా ఉంది కనక శ్రీవిష్ణు బిజినెస్ కోణంలో చూసుకుంటే పెద్ద ఫిగర్లనే నమోదు చేయబోతున్నాడు. వెన్నెల కిషోర్ తో పండించిన కామెడీ యూత్ ని బాగా ఆకర్షిస్తోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM